www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం 2లో...

యాదాద్రి భువనగిరి | బుధవారం 10, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 199 | పేజీలు: 08 | వెల: 5/

## విజన్ డాక్యుమెంట్ నాలుగు గోడల మధ్య

# తయారు చేసిన కాగితం కాదు

- మన విద్యా విధానంలో నాణ్యత, నైపుణ్యత లేదు
- ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ నినాదంతో ముందుకు సాగుతున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 9 (వార్త వేదిక సూర్య): అణగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతి, తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ముగింపు కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రతినిధుల సమక్షంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించి ప్రజలకు అంకితమిచ్చారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్-చైర్మన్ సుమన్ బెరీ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఆనంద్ గ్రూప్ సంస్థల చైర్మన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్ పర్సన్ ఆనంద్ మహీంద్రా , రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, కాలిఫోర్నియా యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసర్, కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్, ప్రముఖ ఆర్థిక వేత్త, కేంద్ర మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అర్విండ్ సుబ్రమణ్యం , ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి పాల్గొని ప్రసంగించారు.

అడోబ్ చైర్మన్, సీఈవో శంతన్ నారాయణ , బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్, ప్రముఖ ఆర్థిక వేత్త రఘు రామ రాజన్, ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ వ్యవస్థాపకులు ప్రేమ్ వాట్సా సదస్సును ఉద్దేశించి విర్చువల్‌గా మాట్లాడారు.ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో రాష్ట్రాన్ని నిలపాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతతో ముందుకు వెళుతున్న




ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా వారు అభినందించారు.

అనంతరం సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములైన వారందరికీ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల పక్షాన అభినందనలు తెలిపారు. “ఈ దార్శనిక పత్రం రూపకల్పన కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , నీతి ఆయోగ్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 4 లక్షల మంది ఆన్‌లైన్‌లో తమ సూచనలు అందించారు.

ఈ ప్రాంత మట్టికి ఒక గొప్ప చైతన్యం ఉంది. జల్, జమీన్, జంగల్ కోసం కొమురం భీమ్ ఆనాడు పోరాటం చేయగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పేదరిక నిర్మూలన కోసం, ఈ భూమి మీద ఆధిపత్యం చెలాయించాలనుకున్న వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. అలాంటి ఉద్యమాల స్ఫూర్తితో తెలంగాణ ఆకాంక్ష నెరవేరినప్పటికీ ఆశించినంత స్థాయిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగలేదు. అందుకే 4 కోట్ల ప్రజలకు సమాన అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి లక్ష్యాలను నిర్దేశించుకున్నాం.

వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు నిర్వహించే 2047 నాటికి బలమైన ఆర్థిక దేశంగా ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఆవిర్భవించాలని ప్రధానమంత్రి నిర్దేశించు కున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా అవతరించాలని విజన్‌ను రూపొందించాం.

తెలంగాణ విజన్ డాక్యుమెంట్ నాలుగు గోడల మధ్య తయారు చేసిన కాగితం కాదు. మేధావులు, ఆర్థిక నిపుణులనే కాకుండా మహిళలు, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసిన ఈ డాక్యుమెంట్‌ను ఈరోజు ప్రజలకు అంకితం చేస్తున్నాం. పరిపాలనా పరమైన నిర్ణయం తీసుకునే ముందు పేదలకు నిస్సహాయులకు ఏ విధంగా సహాయ పడగలవో ఆలోచించి ప్రణాళికలు వేసుకోవాలని జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రి కావడానికిముందు వారికి మహాత్మాగాంధీ సూచించారు.

అదే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా విద్య, నీటి పారుదల రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నాం. దేశంలోనే తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టాలి. ఈరోజుల్లో పేదరికం కొందరికి ఎక్స్‌కర్షన్‌గా మారింది. చిన్నతనంలో అంటరానితనం, పేదరికాన్ని ప్రత్యక్షంగా చూసిన వాడిని. వాటిని మిగతా 2లో..

## రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

- ఫుడ్ ప్రాసెసింగ్.. డేటాసెంటర్లు
- ఫార్మా సెక్టార్... క్లీన్ ఎనర్జీలో భారీ ప్రాజెక్టులు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భారీగా పెట్టుబడులు

హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు మిగతా 2లో..






## జీహెచ్ఎంసీలో వార్డుల సంఖ్య పెంపు

- గ్రేటర్ పరిధిలో 2కోట్ల జనాభా
- ఔటర్ రింగు రోడ్డు వరకు జీహెచ్ఎంసీ
- 7 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలతో కలిపి మహానగర పాలిక
- ఇకపై దేశంలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా గ్రేటర్ హైదరాబాద్
- ఇకపై 300 వార్డులు

హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): జీహెచ్ఎంసీలో వార్డుల సంఖ్యను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ ఉన్న వార్డుల సంఖ్య 150 కాగా వీటిని రెండింతలు చేస్తున్నట్టు సోమవారం జీహెచ్ఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకూ ఉన్న వార్డుల సంఖ్య 150 కాగా వీటిని రెండింతలు చేస్తున్నట్టు సోమవారం జీహెచ్ఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఔటర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం వల్ల వార్డుల సంఖ్యను 300లకు పెంచుతున్నామని సంస్థ తెలిపింది.

తెలంగాణ క్యాబినెట్ నవంబర్ 25న ఆమోదించిన మున్సిపల్ చట్ట సవరణ, విస్తరణ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ సోమవారం ఆమోద ముద్ర వేశారు. ఫలితంగా ప్రభుత్వం ప్రతిపాదించిన ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ వేగవంతం కానుంది. ఔటర్ వరకు విస్తరించి 2వేల చదరపు కిలోమీటర్ల విశాలమైన నగరంగా గ్రేటర్ పరిధిని ఏర్పాటు చేసింది.

ఇప్పటికే 51 శివారు గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేయగా, ఇక అన్ని పురపాలికలను గ్రేటర్‌లో కలిపేయడంతో ఔటర్ రింగు రోడ్డు వరకు జీహెచ్ఎంసీగా మారనుంది. 650 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న గ్రేటర్‌ను మిగతా 2లో..



## భారత్ ఫ్యూచర్ సిటీతో 13 లక్షల మందికి ఉద్యోగాలు

- 13,500 ఎకరాల్లో భవిష్యనగరం, 9 లక్షల జనాభాకు ఆవాసం.
- ఆరు అర్బన్ జిల్లాలుగా ఏర్పాటు
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు.

‘భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా’ అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్న ఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్ టెయిన్ మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరింటిని నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు చెప్పారు.

- ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు.
- మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.
- ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం.
- ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది.
- భవిష్యత్తు అవసరాలకు సరిపోయే మిగతా 2లో..

## నీ చరిత్రను గల్లి నుంచి ఢిల్లీ దాకా బయటకు తీస్తా...

- నువ్వో దొంగదొరసానివి
- కవిత చరిత్ర హీనురాలు.. మంత్రి పదవులు అమ్ముకున్నారు.
- ఉద్యమంలో అసలు కవిత ఎక్కడ ఉంది?
- కేసీఆర్ బిడ్డవయితే నువ్వు కౌన్సిల్ చైర్మన్ దగ్గరకు వెళ్లి రాజీనామా లేఖ ఇవ్వు
- అత్తింట్లో నెగ్గలేక ఇక్కడ డ్రామాలు
- ఇంట్లో కుక్క పేరు విస్కీ పెట్టుకుంది
- కవిత భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా ఉంది
- నీ చరిత్రను గల్లి నుంచి ఢిల్లీ దాకా బయటకు తీస్తా
- పార్టీ పేరుతో 36 ఎకరాల భూమిని దోచుకున్నారు
- కేటీఆర్,హరీష్ ను ఏదో విధంగా అరెస్ట్ చేయించాలనే కాంగ్రెస్ పార్టీతో దోస్తీ
- గాంధీ లాంటి కేసీఆర్‌ని చూసి ఇన్నిరోజులు భరించా.. ఇక తాట తీస్తా
- రేవంత్‌రెడ్డి.. ఒక మిత్రుడిగా, ఒక కొలీగ్‌గా చెబుతున్నా.. కవిత చాలా డేంజర్
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): తండ్రి-సోదరుడిని పల్లెత్తుమాట అనకుండా.. మేనబావ హరీష్‌రావు, ఆయన అనుచరణం లక్ష్యంగా నిరంతరం ఆరోపణలు కురిపిస్తూ, కాంగ్రెస్‌కు పరోక్షంగా అస్త్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై.. ఎట్టకేలకు బీఆర్ఎస్ నుంచి ప్రత్యక్ష దాడి మొదలయింది.

తనను కబ్జాదారుడిగా ఆరోపించిన కవితను..



‘ఇలాంటి కుక్కలు ఇక్కడకు వచ్చి మొరిగిపోయాయ’ంటూ కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు. ఇకపై తన గురించి మాట్లాడితే తాటతీస్తానంటూ అగ్గిరాముడయ్యారు. ఈ సందర్భంగా ఆయన కవిత-ఆమె భర్త.. తండ్రి కేసీఆర్ అధికారం అడ్డుపెట్టుకుని చేసిన భూకబ్జాలు, చేసిన బెదిరింపులను నేరుగా



ప్రస్తావించి సంచలనం సృష్టించారు. తన దగ్గర ఆ చిట్టా ఉందని మరో బాంబు పేల్చారు.

“ఇప్పటివరకూ కేసీఆర్ మొహం చూసి వదిలేశా. ఇకపై సహించేదిలేదు. తాటతీస్తా”నని, వార్నింగ్ ఇచ్చిన ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. హరీష్- కేటీఆర్‌ను జైల్లో వే యించేందుకే మిగతా 2లో..

## సోనియాని నాడు బలి దేవత అన్నది రేవంత్ రెడ్డే!

- ఉద్యమకారులపై తుపాకీ పట్టుకున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి
- నేడు తల్లి విగ్రహాన్ని మారుస్తున్నారు
- సమైక్యవాదుల బాటలో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు రేవంత్ రెడ్డికి లేదు
- అమెరికాలో మన బిడ్డలను జైల్లో వేసిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతావా?
- ఇది భారతీయులను అవమానించడమే
- కేసీఆర్ అంటే పోరాటం, కేసీఆర్ అంటే త్యాగం
- రేవంత్ రెడ్డి అంటే వెన్నుపోటు, రేవంత్ అంటే ద్రోహం.
- నవంబర్ 29 కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 లేదు, డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదు.
- తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): డిసెంబర్ 9 తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు. నవంబర్ 29న కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ దీక్ష ఫలితమే డిసెంబర్ 9 నాటి తెలంగాణ ప్రకటన. నాడు కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లాడకపోతే డిసెంబర్ 9 ప్రకటన వచ్చేది కాదు. నేడు మనం చూస్తున్న జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం ఉండేది



కాదు. చరిత్ర గురించి మాట్లాడితే కేసీఆర్ అంటే పోరాటం, కేసీఆర్ అంటే త్యాగం. కానీ రేవంత్ రెడ్డి అంటే వెన్నుపోటు, రేవంత్ అంటే ద్రోహం. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామాలు చేయమంటే జిరాక్స్ పేపర్లు ఇచ్చి మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ఉద్యమకారుల మీద రైఫిల్ పట్టుకొని బయలుదేరిన రైఫిల్ రెడ్డి ఆయన. అలాంటి వ్యక్తి నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ చరిత్ర హీనుడిగా మిగిలిపోతున్నాడు. తెలంగాణ తల్లి అనేది ఉద్యమ భావోద్వేగాల మధ్య, పోరాట స్ఫూర్తితో పుట్టిన రూపం. ప్రజలు స్వచ్ఛందంగా ఊరూరా, వాడవాడలా విగ్రహాలు పెట్టుకొని పూజించుకుంటున్న తల్లిని రేవంత్ రెడ్డి మార్చాలనుకోవడం దుర్మార్గం.

రేవంత్ సృష్టించినది నకిలీ తల్లి, ఆ తల్లి చేతిలో నుండి మన సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మను తీసేసిన దుర్మార్గుడు రేవంత్. జై తెలంగాణ అనని, ఉద్యమంలో జైలుకు వెళ్ళని రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు మిగతా 2లో..



## ఇండిగో సంక్షోభంపై కఠిన చర్యలు

- ఇండిగో సీనియర్ నాయకత్వానికి షోకాజ్ నోటీసులు జారీ
- ఇండిగో సంక్షోభం- ఏవియేషన్ మార్కెట్ వృద్ధి పై పార్లమెంట్‌లో పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరణ

ఢిల్లీ: భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పార్లమెంటులో ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో తలెత్తిన పెద్ద ఎత్తున విమానాల రద్దు మరియు ఆలస్యం సంక్షోభంపై వివరణ ఇస్తూనే, భారత ఏవియేషన్ మార్కెట్ సాధించిన చారిత్రక వృద్ధి గురించి సవివరంగా ప్రస్తావించారు. మిగతా 2లో..

## జీహెచ్ఎంసీలో వార్డుల సంఖ్య పెంపు

(మొదటి పేజీ తరువాయి)

2వేల చదరపు కిలోమీ టర్లకు విస్తరించడంతో, ఇప్పుడు గ్రేటర్ జనాభా సుమారు మూడింతలు పెరగనుంది. అంటే గ్రేటర్ పరిధిలో 2కోట్ల జనాభా ఉండనుంది.

జీహెచ్ ఎంసీ, మున్సిపాలిటీ యాక్టులో సవరణలు చేసిన సర్కార్, ఔటర్ పరిధిలో విస్తరించి ఉన్న 7 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలతో కలిపి మహానగర పాలికను విస్తరించింది.ప్రస్తుతం విస్తీర్ణం పరంగా ఢిల్లీ, బెంగుళూరు మున్సిపాలిటీల తర్వాతి స్థానంలో హైదరాబాద్ ఉంది. తాజా విలీనం పూర్తి అయితే ఇకపై దేశంలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా గ్రేటర్ హైదరాబాద్ మారనుంది.

1,400 చదరపు కిలోమీటర్లతో ఢిల్లీ మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత 742 చదరపు కిలోమీటర్లతో బెంగుళూరు నగరపాలిక ఉంది. తాజాగా 27 పురపాలికలను కూడా జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు చేరుతుంది.

## నీ చరిత్రను గల్లి నుంచి ఢిల్లీ దాకా బయటకు తీస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ఆమె, సీఎం రేవంత్‌రెడ్డితో చేతులుకలిపారని కృష్ణారావు మరో సంచలన ఆరోపణ చేశారు.

కవిత బీఆర్ఎస్ పార్టీని భ్రష్టుపట్టించడానికి సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కల్పిందని.. అత్తింట్లో నెగ్గలేక ఇక్కడ లేనిపోని డ్రామాలు ఆడుతుందని కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావును, కేటీఆర్ ను జైలుకు వెళ్లేలా లేనిపోని నిందలు వేస్తుందని కృష్ణారావు అన్నారు.

కేసీఆర్ మర్యాద కోసం ఇన్ని రోజులు ఊరుకుంటున్నామని.. ఉద్యమంలో అసలు కవిత ఎక్కడ ఉందన్నారు. లిక్కర్ మాఫీయాతో చేతులు కలిపి, జైల్లో చిప్పకూడు తిన్నావంటూ ఎద్దేవాచేశారు. నీ చరిత్రను గల్లి నుంచి ఢిల్లీ దాకా బయటకు తీస్తా. తమనపై కబ్జాలు అంటున్న కవిత.. బంగారం దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఎక్కడ భూములు కబ్జాలు పెట్టావో బండారం బైటపెడ్తామంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. బాలానగర్‌లో కవిత భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా ఉందని ఓవర్‌ల్యాప్ ల్యాండ్‌ను పార్టీ పేరు చెప్పుకొని క్లియర్ చేసుకున్నారని ఆరోపించారు. పార్టీ పేరుతో 36 ఎకరాల భూమిని దోచుకున్నారని, కవిత అత్తింట్లో నెగ్గలేక ఇక్కడ లేనిపోనీ డ్రామాలు ఆడుతుందని.. ఇలాంటి కుక్కల్నిచాలా మంది చూశామంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీరియస్ అయ్యారు. గాంధీ లాంటి కేసీఆర్ ని చూసి ఇన్నిరోజులు భరించా. ఇక మీదట తాట తీస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు. చివరకు ఇంట్లో కుక్క పేరు విస్కీ పెట్టుకుంది అని ఎగతాళి చేశారు.

కవిత చరిత్ర హీనురాలు, మంత్రి పదవులు అమ్ముకున్నారు. భూముల దోపిడీలు చేశారు. పార్టీలో కుట్రలు పన్నారు. కేసీఆర్ మర్యాద కోసం ఊరుకుంటున్నాను, ఇక సహనంతో ఉండేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్ ఎమ్మెల్యేలపై గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కోసం హైదరాబాద్ ఎమ్మెల్యేలు కలిసి నడుస్తున్నామని, నగరంలో ఉండే ఎమ్మెల్యేలు 'బీ.టీ. బ్యాచ్' అని చెప్పడం దారుణమని విమర్శించారు. "ఉద్యమంలో పనిచేయకపోయినా, తాము అందరం తెలంగాణ కోసం పని చేశాం. మేము ఉద్యమం చేశామని ఎప్పుడూ చెప్పుకోలేదు" అని కృష్ణారావు స్పష్టం చేశారు.

"తెలంగాణ చరిత్రను లిక్కర్ పేరుతో నాశనం చేసావు. తెలంగాణ చరిత్ర హీనురాలు కవిత. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తన స్థాయి కవితకు లే దు. నీ లాంటి కుక్కలు చాలామంది ఇక్కడికి వచ్చి మెరిగి పోయారు" అని విమర్శించారు. .

కేసీఆర్‌పై అభిమానంతో మా ఎమ్మెల్యేలు మాట్లాడటం లేదని, కవిత బండారం బయటపెట్టితే తెలుస్తుందని హెచ్చరించారు. బాలానగర్‌లో కవిత భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా ఉందని ఆరోపించారు. పార్టీ లోపల కుట్రలు చేస్తోందని, హరీష్ రావును పార్టీ నుండి వెళ్లగొట్టాలన్నదే కవిత టార్గెట్. కేటీఆర్‌ను ఏదో విధంగా అరెస్ట్ చేయించాలనే కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టింది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు.

"నువ్వెంత? నీ బతుకెంత? నేను నోరుతెరిస్తే ఉరిపెట్టుకుంటావ్. నువ్వేమైనా సొక్కనైన దానివా? నువ్వో దొంగదొరసానివి. బిటి బ్యాచ్ అంట. ఆరోజు మేం 15 మందిమే రాకపోతే నీకు తెలిసేది. నువ్వు ఎంపి ఎట్లయ్యేదానివి? నేనేం చేశానో మా ప్రజలకు తెలుసు. నీకేం తెలుసు నీ ముఖానికి? అప్పుడు అయ్యను అడ్డంపెట్టుకుని సంపాదిస్తున్నవ్. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని సంపాదిస్తున్నవ్. ఇదిగో నీ మొగుడి ఆస్తి. నీ మొగుడు. సంతకం, ఫొటో చూడు. నీ మామ ఇక్కడ హైదరాబాద్‌లో పుట్టారా?

రేవంత్‌రెడ్డి.. ఒక మిత్రుడిగా, ఒక కొలీగ్‌గా చెబుతున్నా. కవిత చాలా డేంజర్. ఈమె నీ పేరు చెప్పుకుని కబ్జాలు చేసి కోట్లు సంపాదిస్తోంది. విచారణ జరపండి. విదేశాల్లో బతుకమ్మ ఆడి కోట్లు డొనేషన్లు సంపాదించింది నువ్వు. నీకు చిత్తశుద్ధి ఉంటే, కేసీఆర్ బిడ్డవయితే నువ్వు కౌన్సిల్ చైర్మన్ దగ్గరకు వెళ్లి రాజీనామా లేఖ ఇవ్వు. ఎవరైనా లెటర్ పంపిస్తారా? ఎందుకీ డ్రామాలు? నీకే తెలివుందనుకుంటున్నవా? ఒరిజినల్‌గా లెటరు ఇచ్చి అనర్హత వేటు వేయించుకో. రాజీనామా ఆమోదించుకో. మా పార్టీ భిక్ష నీ ఎంపి. మా భిక్ష తో నువ్వు ఎమ్మెల్సీవయ్యావ్. ఇంకోసారి నా గురించి మాట్లాడితే, రోజూ నీ చరిత్ర తీసే పనిలోనే ఉంటా"ని కృష్ణారావు, ఎమ్మెల్సీ కవితపై అగ్గిరాముడయ్యారు.

## డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం

- ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు
- తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,డిసెంబర్ 9(వార్త వేదిక సూర్య): గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం. నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9 న తెలంగాణ ఏర్పాటును ప్రకటించింది. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది.



ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చారు. సోనియా గాంధీ గారి జన్మదినం డిసెంబరు 9నే.. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ గారి పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం.. డిసెంబర్ 9, 2009న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇది. ఆ ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం..

అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం. 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం.

## భారత్ ఫ్యూచర్ సిటీతో 13 లక్షల మందికి ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.

- అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది.
- వన్ తారా వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది.
- సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది.
- ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం.
- లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయి.

## ఇండిగో సంక్షోభంపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

గత దశాబ్దంలో భారత ఏవియేషన్ రంగం చరిత్రలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం నివేదికల ప్రకారం, భారతదేశం 2024 నాటికి ప్రపంచంలో 5వ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా అవతరించింది, వార్షికంగా 11.1% వృద్ధిని సాధించింది. దేశీయంగా (Domestic Airline Market) చూస్తే, మనం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా ఉన్నాము. మన దేశీయ ఎయిర్‌లైన్ సామర్థ్యం (సీటింగ్ కెపాసిటీ) వార్షికంగా 6.9% చొప్పున పెరుగుతోంది. ఈ వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థపై, పౌరుల ఆకాంక్షలపై మనం సాధించిన విజయాలను సూచిస్తున్నాయి.

ఈ వృద్ధి కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాలేదు. ప్రతి సామాన్య పౌరుడికీ విమాన ప్రయాణాన్ని చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించిన 'ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్' పథకం ద్వారా గత దశాబ్దంలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 157 కు రెట్టింపు అయ్యింది. రాబోయే ఐదేళ్లలో దేశంలో మరో 50 కొత్త విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తాయి. ఈ మౌలిక సదుపాయాల విస్తరణ... భారత వృద్ధి కథనానికి వెన్నెముక వంటిది. మంత్రి ఇండిగో ఎయిర్‌లైన్ కార్యకలాపాల వైఫల్యాన్ని తీవ్రంగా పరిగణించారు. ఎయిర్‌లైన్ యొక్క ప్రణాళికా లోపాలు మరియు నిబంధనలను పాటించకపోవడం కారణంగా ఇబ్బంది కలిగితే, ఆ సంస్థపై "చాలా కఠినమైన చర్య" తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) ఇప్పటికే ఇండిగో సీనియర్ నాయకత్వానికి షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, పూర్తిస్థాయి విచారణను ప్రారంభించిందని తెలిపారు. ప్రయాణీకుల రీఫండ్‌లు, బ్యాగేజీ సమస్యలు, సహాయక చర్యలు తమ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్నాయని, ఇప్పటికే ?750 కోట్లకు పైగా రీఫండ్‌లు జరిగాయని తెలియజేశారు.

### FDTL మరియు భద్రతకు ప్రాధాన్యత

ఈ సంక్షోభానికి కారణమంటూ ఇండిగో చూపుతున్న కొత్త FDTL (Flight Duty Time Limitations) నిబంధనలను మంత్రి ఖండించారు. కొత్త FDTL నిబంధనలు పైలట్ల అలసటను నివారించడానికి , ప్రయాణీకుల భద్రతను పెంచడానికి శాస్త్రీయంగా రూపొందించబడ్డాయని, భద్రత విషయంలో రాజీపడటానికి అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సంక్షోభం నిబంధనల వల్ల కాదని, ఇండిగో యొక్క అంతర్గత సిబ్బంది రోస్టరింగ్ మరియు నిర్వహణలో ఉన్న లోపాల వల్లే జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. భారత ఏవియేషన్ రంగం మరింత పటిష్టంగా ఉండటానికి, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెండు సంస్థల ఆధిపత్యం కాకుండా, మరిన్ని కొత్త ఎయిర్‌లైన్స్ స్థాపనను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రయాణీకుల సౌలభ్యం, గౌరవం, మరియు హక్కుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, దీని కోసం దీర్ఘకాలిక చర్యలు తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

ప్రపంచ వైమానిక రవాణా పరిశ్రమలో కీలక పాత్ర పోషిస్తున్న దేశం. మన దేశ వృద్ధి, కనెక్టివిటీ, సాంకేతిక ఆవిష్కరణలు... మన ఏవియేషన్ రంగ భవిష్యత్తును అత్యంత ఉజ్వలంగా మారుస్తున్నాయి.

## విజన్ డాక్యుమెంట్ నాలుగు గోడల మధ్య తయారు చేసిన కాగితం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సమూలంగా రూపుమాపాలని అనుకుంటున్నా. అత్యంత నిరుపేదలకు అభ్యున్నతి లక్ష్యంగా అందరినీ దృష్టిలో పెట్టుకుని ఈ విధాన పత్రం రూపొందించాం. ఒకవైపు వివక్ష రూపుమాపాలని చెబుతూ, కులాల







వారిగా వేర్వేరు పాఠశాలలు నిర్మించాం. మన విద్యా విధానంలో నాణ్యత, నైపుణ్యత లేదు. అందుకనే వాటి స్థానంలో అందరికీ ఒకే చోట విద్యను అందించాలన్న లక్ష్యంతో 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. దేశంలో 140 కోట్ల జనాభా కలిగి ఉన్నప్పటికీ విశ్వ క్రీడల్లో ఒక్ బంగారు పతకం సాధించలేకపోతున్నాం. ఇలాంటి అనుభవాల నేపథ్యంలోనే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. యువతలో నైపుణ్యత కొరవడుతోందని రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విద్యపై పెట్టే ఖర్చు పెట్టుబడిగా చూడాలి. మన పిల్లలు భవిష్యత్తులో దేశ పునర్నిర్మా ణంలో







భాగస్వాములవుతారు.

ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ నినాదంతో ముందుకు సాగుతున్నాం. పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నది మా ఆకాంక్ష. ఎంతో ఉదాత్తమైన లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను నెరవేర్చడంలో మీరంతా మద్దతుగా నిలవండి.." అని ముఖ్యమంత్రి ముగించారు.

## సోనియాని నాడు బలి దేవత అన్నది రేవంత్ రెడ్డే!

(మొదటి పేజీ తరువాయి)

లేదు. ఎన్నికల ముందు తలరాతలు మారుస్తానని చెప్పి, ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నాడు. చేసింది శూన్యం.. ఎరువుల కొరత తెచ్చాడు, విత్తనాల ధరలు పెంచాడు, కరెంటు కోతలు తెచ్చాడు, రైతుబంధు ఎగ్గొట్టాడు. రైతు బీమా డబ్బులు కూడా కట్టకుండా రైతులను గోస పెడుతున్నాడు. కాకతీయ తోరణాన్ని, చార్మినార్‌ను చిహ్నం నుంచి తొలగిస్తానంటాడు. రవీంద్ర భారతి కంటే రామోజీ ఫిలిం సిటీ గొప్పదని మాట్లాడి, తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. కాళోజీ, దాశరథి, గద్దర్ లను చిన్న చేసి మాట్లాడుతున్నాడు. అమెరికాలో మన తెలుగు పిల్లలకు బేడీలు వేసి జైల్లో పెట్టిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతాడట. పన్నులు పెంచి, వీసాలు కఠినం చేసి భారతీయులను ఇబ్బంది పెడుతున్న ట్రంప్ పేరు పెట్టడం అంటే భారతీయులను అవమానించడమే. మన పిల్లల ఉద్యోగాలు ఊడగొడుతున్న వ్యక్తికి నీరాజనాలు పడతావా రేవంత్ రెడ్డి?

డిసెంబర్ 9న తెలంగాణ ఇస్తామని ప్రకటించి, ఆ తర్వాత వెనక్కి తీసుకున్న సోనియా గాంధీని నాడు బలి దేవత అన్నది రేవంత్ రెడ్డే. ఇప్పుడు ఆ సోనియా గాంధీకి గుడి కడతామంటున్నాడు. నాడు తెలంగాణ వెనక్కి తీసుకున్నప్పుడు మన యువకులు బలిదానాలు చేసుకున్నారు. సోనియాగాంధీ పేరు మీద ఉత్తరం రాసి ఏఐసీసీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకున్నారు యాదిరెడ్డి. యాదిరెడ్డి పార్థివ దేహాన్ని ఏపీ భవన్ కు కూడా రానివ్వని దుర్మార్గపు పాలన అది. బహుశా దేశంలో ఒక కాస్ కోసం ఇన్ని పదవులకు రాజీనామా చేసిన నాయకుడు ఎవరైనా ఉంటే అది కేసీఆర్. పదవులే కాదు ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్. నిమ్స్ లో కేసీఆర్ కి సోడియం లెవెల్స్ తగ్గిపోయినాయి. కిడ్నీ ఫెయిల్ అయిపోతాయి మనిషి చనిపోతాడని డాక్టర్లు మాకు చెప్పారు. నేను పోయి కేసీఆర్ కి దీక్ష విరమించుకోవాలని చెప్పే ప్రయత్నం చేస్తే, నాకే తిరిగి ధైర్యం చెప్పి తెలంగాణ వచ్చేవరకి నా ప్రాణం పోదు మనం కొట్లాడుదామని అన్నాడు కేసీఆర్.అయితే జైత్రయాత్ర లేకపోతే శవయాత్ర అని కేసీఆర్ తేల్చి చెప్పారు.

నా శవం మీద తెలంగాణ జెండా కప్పండి అని చెప్పిన గొప్ప నాయకుడు. ఆయన ఉద్యమంలో ఆమరణ దీక్ష వల్ల, పోరాటం వల్ల వారి ఆయుష్షు పది సంవత్సరాలు తగ్గింది. దేవుని దయవల్ల, తెలంగాణ ప్రజల ఆశీస్సుల వల్ల చాలా ఆరోగ్యంగా ఉన్నారు కేసీఆర్ ఇప్పుడు. తెలంగాణ ప్రజల పక్షాన కేసీఆర్ పోరాటం చేస్తారు. కచ్చితంగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు.

ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పదాన్నే నిషేధించారు. తెలంగాణ వెనుకబడ్డది కాదు వెనుకబడేయబడ్డది అని జయశంకర్ సార్ చెప్పేవారు. కేసీఆర్ పోరాటం వల్ల, తెలంగాణ రావడం వల్లే నేడు 24 గంటల కరెంటు, ఇంటింటికి నీళ్ళు, కోటి ఎకరాల మాగాణి సాధ్యమైంది. తలసరి ఆదాయంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచింది. కానీ నేడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణను మళ్లీ వెనుకబడేసే కుట్ర జరుగుతోంది. సమైక్యవాదుల బాటలో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. ప్రజల పక్షాన కేసీఆర్ మళ్ళీ పోరాటం చేస్తారు, కచ్చితంగా మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు. ఈ రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుంది.

## రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

రానున్నాయి.

ఇన్‌ఫ్రాకీ డిసి పార్క్స్ 150 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది.

జెసికే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద



స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.

ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం-వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిరవ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.

వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి.

రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.

ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.

ఆర్సీ సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి.

పర్వ్యా గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.

అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3 వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.

హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9 వేలకి పైగా ప్రత్యక్ష-పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.

గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500-3 వేల మందికి ఉపాధి కల్పించనుంది.


భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.


ఆహార-పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది.


గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్ నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

## గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నెట్ జీరో స్టాల్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ లో భాగంగా ఎక్స్పోలో విద్యుత్ శాఖ హరిత ఇంధనం ఉత్పత్తి పై ఏర్పాటుచేసిన నెట్ జీరో స్టాల్ కు విశేష ఆదరణ లభిస్తుంది. ఈ స్టాల్ లో విద్యుత్ వెహికల్, వేస్ట్ టు ఎనర్జీ, పవన విద్యుత్తు, పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ, సోలార్ ఫలకాలతో





విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ఏర్పాటు చేశారు.

మంగళవారం, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి , పలువురు ప్రముఖులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు స్టాల్‌ను సందర్శించి అక్కడ ప్రదర్శిస్తున్న నమూనాలను నిశితంగా పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ప్రదర్శించడం వలన ఈ స్టాల్ అత్యధిక సందర్శకులను ఆకర్షించింది. పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరుకు సంబంధించి రియల్ టైంలో ప్రదర్శించడం పలువురిని కట్టిపడేసింది.

పర్యావరణం, గ్రీన్ ఎనర్జీ పై అవగాహన కల్పించడానికి నెట్ జీరో క్విజ్ సాఫ్ట్వేర్ కూడా రూపొందించారు. పలువురు సందర్శకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్విజ్ లో పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్ ను పొందారు. గర్వ ఒక ముఖ్యమంత్రి మరియు డీజీపీ కూడా ఎంతో ఉత్సాహంగా క్విజ్ లో పాల్గొన్నారు. TGSPDCL సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, రెడ్ కో VC & MD అనిలా, TGSPDCL డైరెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు సందర్శకులకు ఈ నమూనాల గురించి వివరించారు.






## మోచి సంఘం బలోపేతానికి కృషి చేస్తా..

**మోచి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఓటారికారి లింగం**

**కోరుట్ల, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** కోరుట్ల పట్టణ మోచి సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఆదివారం ఎన్నుకున్నారు. ఆదివారం మోచి సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. అధ్యక్షులుగా ఓటరికారి లింగం, ఉపాధ్యక్షులుగా కొండ్లేపు సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొండ్లేపు రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి గా రాచర్ల ప్రసాద్, తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మోచి సంఘం అధ్యక్షులు ఓటారికారి లింగం మాట్లాడుతూ సంఘం అభివృద్ధి,బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు నారాయణ, ఆంజనేయులు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గెలిపించండి... సేవకురాలిగా పని చేస్తా

**తొర్రూర్, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** ఓట్లు వేసి గెలిపించండి.. సేవకురాలిగా పనిచేస్తానని అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ పుట్ బాల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అమ్మాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పేద,



మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతే తన ధ్యేయమని, గ్రామంలో నెలకొన్న సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాపురం మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కడారి జయసింహ రెడ్డి, నరసింహారెడ్డి, తీగల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక..

**అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి




పోటీలలో అండర్ -17 1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపించండి..

**-సర్పంచ్ అభ్యర్థి కళావతి లింగయ్య గౌడ్**

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామంలో బీజేపీ బలపర్చిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య గౌడ్ భారీఎత్తున ర్యాలీ



నిర్వహించి, జనసమూహంతో ఓటర్ల మంచి చెడులు తెలుసుకుంటూ కత్తెర గుర్తుపై ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ... పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు.

పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ వీసీ లోజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది కి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు..

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

**మోత్కూరు, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మోత్కూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ సోనియాగాంధీ 2004బిబి2014 వరకు యూపీఏ చైర్ పర్సన్ ఉన్న సమయంలో దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ చే పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలు తీసుకొచ్చిందని ఆమె సేవలను కొనియాడారు. 2009 తెలంగాణలో మలిదశ ఉద్యమ సమయం సందర్భంగా దాదాపు 1500 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు క్రమంలో విద్యార్థుల ఆత్మహత్యలను చలించి యూపీఏ భాగస్వామ్యం పార్టీలను ఒప్పించి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నష్టపోతున్న విషయం తెల్సి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి దని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మండల ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మ ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,



మహిళ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, మాజీ ఎంపిటిసి లు కురిమిళ్ళ ప్రమీల, లెంకల వేణు, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కూరెళ్ళ శ్రీరాములు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సుంకిశాల అనిల్ కుమార్, పోలినేని స్వామి రాయుడు, కోమటి జనార్ధన్ పల్లపు సమ్మయ్య, కారుపోతుల శ్రీనివాస్, బండారు వెంకట్ రెడ్డి , కొండ అనిల్ సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ పాలోజు శేఖరాచారి ,తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గొప్ప త్యాగశీలి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.

ఈరోజు శ్రీమతి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వేడుకలలో పాల్గొని కేక్ కత్తిరించి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూపీఏ పార్లమెంటరీ పార్టీ శ్రీమతి సోనియా గాంధీని నాయకురాలిగా ఎన్నుకున్నప్పటికీ భారతదేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్నఆ పదవిని తిరస్కరించి మన్మోహన్ సింగ్ పేరును సోనియాగాంధీ సూచించారని ప్రధానమంత్రి పదవిని కూడా వదులుకున్న శ్రీమతి సోనియా గాంధీ గొ ప్ప త్యాగశీలి అని జువ్వాడి ఈ కృష్ణారావు కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నయీమ్ మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్



మాజీ కౌన్సిలర్లుఎంబేరి నాగభూషణం శ్రీమతి సోగ్రాబి సంఘ లింగం యతిరాజం నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, తెడ్డు విజయ్, ఎడ్ల రమేష్, కటుకం దివాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ, వసీద్, ముజ్బిత్, రహీం, బన్న రాజేష్, దశరథం, కాశిరెడ్డి వెంకటరెడ్డి, రియాజ్, సోగ్రాబీ, యాటం అరుణ్, ముత్యాల గంగాధర్, నజ్జు, వసీం, రషీద్, పెండెం రమేష్, సదుల వెంకటస్వామి, కిరణ్, శ్రీను, జిందం లక్ష్మీనారాయణ, రంగు సత్యనారాయణ నేమురి భూమయ్య రమేష్ రిజ్వాన్ లక్ష్మణ్ కిరణ్ సమీద్ తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధుల కోసం జాతీయస్థాయిలో బ్రహ్మకుమారీస్-కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా 'సంగం' ప్రాజెక్టు

**-సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభం**

**-వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సేవా సంస్థతో కలిసి ꞉సంగం' పేరుతో జాతీయ స్థాయి ప్రాజెక్టును ప్రారంభించింది. కుటుంబంలో,సమాజంలో వృద్ధుల్ని గౌరవించే భారతీయ సంస్కృతిని వ్యాప్తి చేయటం,వయోధికులు మానసిక-శారీరక ఆరోగ్యంతో ఆనందంగా ఉండటం కోసం "ఏజ్ విత్ ప్రైడ్ & లివ్ విత్ డిగ్నిటీ (గౌరవంగా వృద్ధాప్యం & హుందాగా జీవనం)" నినాదంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును ఘనంగా ప్రారంభించారు.

మంగళవారం బీబీ నగర్ సమీపంలోని బ్రహ్మకుమారీస్-సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌లో 'సంగం' ప్రాజెక్టును వందకు పైగా వృద్ధాశ్రమాల నిర్వాహకుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ స్థాయి వరకు స్థానిక ప్రభుత్వాలు, బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రాలు కలిసి సంయుక్తంగా చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు,మానసిక ప్రశాంతత-శారీరక ఆరోగ్య శిక్షణ శిబిరాల గురించి వివరించారు.

సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె.రాజ కుమారీ,బి.కె.సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన

ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రతినిధులను సత్కరించారు.బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ముఖ్య కేంద్రం నుంచి వచ్చిన సమాజసేవ నిపుణులు వృద్ధాశ్రమాల నిర్వాహకులకు ధ్యాన యోగ-వ్యక్తిత్వ నైపుణ్యాల శిక్షణ అందించారు.

బ్రహ్మకుమారీస్ సోషల్ వింగ్ వైస్ చైర్మన్ బి.కె.ప్రేమ్ కుమార్, బి.కె.వీరేందర్,బి.కె.గిరీశ్, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ స్టేట్ కౌన్సిల్‌సభ్యుడు డాక్టర్.జి.నాగేశ్వర రావు, వివిధ రాష్ట్ర,జిల్లా స్థాయిల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి ఊరిని రక్షిస్తా..

## స్వంత నిధులతో మినీ అంబులెన్స్,ఫిల్టర్ వాటర్ సదుపాయం కల్పిస్తా

### -సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్



గౌన్ గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 09 వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సిపిఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే ప్రజల ఆపద కి అవసరమయ్యే మిని అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని,ప్రతి ఇంటికి ఉచితంగా ఫిల్టర్ వాటర్ని మా స్వంత నిధులతో ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో రోజురోజుకు పెరిగిపోతున్న కోతుల సమస్య నుండి ప్రజలకు విముక్తి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారిస్తామని గ్రామ ప్రజలంతా మాకు అండగా ఉండి ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అట్లాగే నాతో పాటు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న 1వ వార్డు అభ్యర్థి నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి గ్యాస్ పొయ్యి గుర్తుకు , 2 వ వార్డు అభ్యర్థి పెసరకాయల స్రవంతి నర్సింహారెడ్డి గౌన్ గుర్తుకు 3 వార్డు అభ్యర్థి కసరబోయిన మమత లింగస్వామి యాదవ్ గౌన్ గుర్తుకు, 4 వ వార్డు దండు మంజుల గ్యాస్ పొయ్యి గుర్తుకు, 5 వ వార్డు గున్నేబొయిన స్వామి యాదవ్ గ్యాస్ పొయ్యి గుర్తుకు , 6 వ వార్డు మంగ శ్రీనివాస్ గౌన్ గుర్తుకు, 7 వ వార్డు అభ్యర్థి జన్నపాల నవ్యశ్రీ శేఖర్ గౌన్ గుర్తుకు, 8 వ వార్డు అభ్యర్థి సామ నరేందర్ రెడ్డి గ్యాస్ పొయ్యి గుర్తుకు, 9 వ వార్డు అభ్యర్థిగా సంగపాక అరుణ స్వామి

# మూడు విడుతలగా పంచాయతీ ఎన్నికలు : మద్యం దుకాణాలు బంద్




**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజాశాంతి భద్రతలు కాపాడటానికి మద్యం దుకాణాలు తాత్కాలికంగా మూసివేయాలని పోలీస్ , ఎక్సైజ్, ఆదాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత మండలాల్లోని బార్లు, రెస్టారెంట్లు, మరియు కల్లు దుకాణాలు క్రింది తెలిపిన విధంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

**దుకాణాల మూసివేత వివరాలు:**

ఫేజ్ -I

6 మండలాలు: (ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ (ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో తేది:09-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (11-12-2025) మూసివేయాలన్నరు..

ఫేజ్ -II

5 మండలాలు: (భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట) మండలాల్లో తేది: 12-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (14-12-2025) మూసివేయాలన్నరు.

ఫేజ్ - III

(చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్

6 మండలాల్లో తేది:

15-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (17-12-2025) మూసివేయాలన్నారు

ప్రజా శాంతి భద్రత కోసం ప్రతి ఒక్కరూ ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు, ఆదాయ, ఎక్సైజ్ శాఖలు కఠినంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. చట్ట ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నన్ను ఆశీర్వదించండి...

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

### - సర్పంచ్ అభ్యర్థి ద్యాగ గంగాధర్

**కోరుట, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** వెంకటాపూర్ గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ద్యాగ గంగాధర్ అన్నారు. మంగళవారం ఉదయం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో సమస్యలైనా విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచిగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనతోపాటు తన ప్యానల్‌లో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులను కూడా గెలిపించాలన్నారు. తన ప్యానల్ లో ఉన్న వార్డు సభ్యులు రైసా, ద్యాగ గంగరాజు, బల్సు రాజారెడ్డి, పిట్టల శ్రీనివాస్-రాజేశ్వరి, పిట్టల శ్రీధర్ -రాధ, పిట్టల శివకుమార్, గంధం రాజం, సంగర్తి సంజీవ్, బరకం బక్కన్న లను గెలిపించవలసిందిగా కోరారు.





# ప్రజా సమస్యలపై పోరాడే వారికే ఓటు వేయండి

### - బడుగు అనిత రమేష్

**రామన్నపేట, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** గ్రామ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉండి, స్థానికంగానే ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వారికే ప్రాధాన్యత మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని సిరిపురం గ్రామ సిపిఐ(ఎం) పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బడుగు అనిత రమేష్ అన్నారు.

మంగళవారం మండలంలోని సిరిపురం గ్రామ సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయ ఆవరణలో అభివృద్ధి ప్రణాళిక కరపత్రాన్ని వార్డుల అభ్యర్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే అవినీతి లేని నీతివంతమైన పాలనను అందిస్తానన్నారు.సిరిపురం గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే వెంటనే గ్రామంలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష కమిటీ వేసి గ్రామ సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తాము,గ్రామానికి సిరిపురం నుండి వెల్మినేడు, తుమ్మలగూడెం, పెద్దకాపర్తి వరకు బి.టి. రోడ్డు వేయిస్తాం.గ్రామంలో సి.సి.రోడ్లు మరియు డ్రైనేజి లేని బజారులో అందరి సహాకారం తోటి నిర్మాణము చేయిస్తాం. అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల అభ్యర్థులు జెల్ల సూర్య కళ శ్రీనాథం, బల్గురి అంజయ్య, పబ్బు వెంకటేశం గౌడ్, పవడాల సతీష్, భారత జయమ్మ మృత్యుంజయ, మోటి స్వామి, వర్గాల భవాని నాగరాజు, కంకాల పద్మ శేఖర్, ఎస్కే బిస్మిల్లా బేగం మజీద్, గాదె నరసింహ, భాషబోయిన రవి, సంగిశెట్టి మహేష్ తదితరులు ఉన్నారు.



# మా భూములు కబ్జాలకు గురి కాలేదు

**మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నాం**

**ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించిన మహేశ్వరం రైతులు**

**ఎమ్మార్వో అప్పల నాయుడుకు వినతి పత్రం అందజేసిన మహేశ్వరం రైతులు**

**పెయ్యాల బోవయ్య, బహదూర్ గూడ శంకరయ్య, స్వర్ణగంటి సంజీవ**

**మహేశ్వరం, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదని మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని మహేశ్వరం రైతులు తెలిపారు. ఇటీవల వివిధ పత్రికలో వచ్చిన వార్తలను ఖండిస్తూ మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461 పై మేమే కబ్జాపై ఉన్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం రైతులు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలోని 461 లో గల సర్వే నెంబరు లో 128 ఎకరాల భూమి ఎలాంటి కబ్జాలకు గురి కాలేదు అని రైతులు తెలియజేశారు ఈనెల 6 -12 -2025 నాడు వివిధ పత్రికలలో వచ్చిన న్యూస్ తప్పుడు సమాచారమని మా భూమిపై కొందరు నాయకులు తప్పుడు సమాచారం చేస్తున్నారని ఈ పొలంలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని తెలిపారు ఎక్స్ సర్వీస్ మెన్ భూములు వారికి ఉన్నవి రైతుల భూములు రైతులకు ఉన్నయని మా భూములు ఎలాంటి కబ్జాలకు గురి కాలేదని ఇప్పుడు జరుగుతున్న రాజకీయాలకు కోసమే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయం చేయాలని కొందరు కావాలని కుట్ర చేశారని భూములు అమ్మ లేదు కొనలేదు మా భూములు మా వద్దనే ఉన్నాయని మేము వ్యవసాయం చేసుకుంటున్నామని రైతులు తెలిపారు.మరోసారి ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశామని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు. పెయ్యాల బోవయ్య. బహదూర్ గూడ శంకరయ్య. స్వర్ణ గంటి సంజీవ. పెయ్యాల చెన్నయ్య. పెయ్యాల బాలయ్య. దానప్ప గారి కృష్ణ.దానప్ప గారి ఈశ్వరమ్మ కొంగ రామచంద్రయ్య. బహదూర్ గూడ పోచమ్మ. పెయ్యాల దాసు. పెయ్యాల కుమార్.తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**ఆర్టీసీ బస్టాండ్ బస్సులలో వెళ్తున్న మహిళలకు స్వీట్ పంపిణీ చేసిన మహిళ కాంగ్రెస్ నాయకులు. .**

**మోత్కూరు, డిసెంబర్ 09 (వార్తా వేదిక సూర్య):** అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు రెండేళ్లుగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సమర్ధవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ , మాజీ ఎంపిటిసి కురిమిళ్ల ప్రమీల "లు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నాడు ఈ మేరకు మోత్కూరుఆర్టీసీ బస్టాండ్‌లోని బస్సులలో వెళ్తున్న మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలినేని స్వామి రాయుడు, , సుంకిశాల అనిల్ , అన్నెపు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేసి కందిమల్ల గోపాల్ రెడ్డిని గెలిపించండి



**రామన్నపేట, డిసెంబర్ 09 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో కాంగ్రెస్ 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్ తన గ్యాస్ స్టవ్ గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా ఎన్నుకుంటే నీర్నెముల గ్రామాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి చేస్తామని అన్నారు.గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. భారీ జన సందోహం మధ్య ప్రచార హెూరు సాగిస్తున్నామని తెలిపారు.

# స్రవంతి హరిబాబు గెలుపుకోసం అందరం కృషి చేయాలి

## కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించుకుందాం

### -ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్



**ఆత్మకూరు (ఎం),డిసెంబర్ 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గెలుపు కోసం అందరం కృషి చేయాలని కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఒకరి నోటా స్రవంతి గెలుపు ఖాయం మాట వింటుంటే భారీ మెజారిటీతో పల్లెపహాడ్‌లో ఎప్పడు రాని మెజారిటీ తో గెలవబోతుందని, ప్రభుత్వ విప్ ఐలన్న సహకారంతో మన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు,సీసీ రోడ్ల మరమ్మతులు ,ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం, రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ వంటి పథకాలు అమలు ఐయ్యాయి అధికారంలో ఉన్నాము కాబట్టి మన అభ్యర్థి స్రవంతి హరిబాబు ల కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించుకుందాం అన్నారు.గెలిసిన తర్వాత మరిన్ని నిధులు మన ఊరుకి మంజూరు చేసుకుందాం అన్నారు.

# మన ఊరు అభివృద్ధి కోసం కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించండి

### -సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు

**ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గ్రామంలో



గడపగడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి పని చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.


యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183





# నల్గొండలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

**నల్లగొండ, డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
నవంబర్ 29 నుండి మొదలైన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష 11 రోజులపాటు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 నాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు విజయ దివసును నేడు నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ ఎన్జీ కాలేజ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం గులాబీ రంగు బెలూన్లను ఆకాశం లోకి వదిలారు. అనంతరం డిఈఓ ఆఫీస్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... మొక్కవోని ధైర్యంతో తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే విధంగా నవంబర్ 29 నుండి ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించడంతో ఢిల్లీ పెద్దల పీఠాలు కదిలి డిసెంబర్ 9వ తేదీన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు.

ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అనేక అవరోధాలు ఎదురు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మద్దతు తో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. అందుకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన ఈ రోజును విజయ్ దివస్‌గా జరుపుకుంటు న్నామన్నారు. వచ్చిన తెలంగాణకి తొలి ముఖ్యమంత్రిగా అనేక పథకాల తో సంబంద వర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు పరిచారు. నీళ్లు,నిధులు, నియామకాలు అన్నింట తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే నెంబర్ వన్‌గా చేశారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధిని తుంగలతోక్కి. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నదని ప్రజా పోరాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్ కొండూరు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి మారగోని గణేష్, దండంపెల్లి సత్తయ్య, జమాల్ ఖాద్రి పల్లె రంజిత్, బొజ్జ వెంకన్న పిన్నపరెడ్డి మదుసూదన్ రెడ్డి, గంజి రాజేందర్ మహమ్మద్ అన్వర్ పేర్ల అశోక్ దొడ్డి రమేష్, మాతంగి అమర్ గాలి రాధిక, నజీర్ రాములు, కోటయ్య కొంగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రత

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**


**పాత నేరస్థులు, రౌడీ షీటర్ బైండవర్, కదలికలపై నిఘా**

**ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి ఉల్లంఘిస్తే కేసులు తప్పవు**

**శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా పరిధిలో మూడు దశల్లో 869 గ్రామ పంచాయతీల్లో జరిగే ఎన్నికలకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డిఎస్పీ లు,23 మంది సీఐలు, 84 మంది ఎస్.ఐల తో కలిపి 1680 మందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 442 గ్రామపంచాయతీలను సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,రూట్



మొబైల్ పార్టీ అదనంగా పర్యవేక్షిస్తుంది. ఎలాంటి ఇబ్బంది లేదా సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్తులు, రౌడీషీటర్స్ కదలికలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాచరణ రూపొందించి అన్ని కోణాల్లో దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా నేర చరిత్ర కలిగిన గత ఎన్నికల్లో కేసులలో గొడవల్లో ఉన్న పాత నేరస్తులు,రౌడీ షిటర్లను 1141 మందిని బైండోవర్ చేసి మళ్లీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైనా బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) యాక్ట్ అమలులో ఉంటుంది కావున 4 గురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా ఉండకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందజేయాలని కోరారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# తిప్పర్తిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బైక్ ర్యాలీ

**నల్లగొండ, డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
వందలాదిమంది యువకులు బైకులతో పాత గ్రామపంచాయతీ, మజీదు, పాత తిప్పర్తి, సైదు బావి గూడెం, తిప్పలమ్మ గూడెం నుంచి తిప్పర్తి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం తిప్పర్తి బస్టాండ్ సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు.

అధిక సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి వక్తలు ప్రసంగించారు. బద్దం సుధీర్ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న తిప్పర్తి అభివృద్ధి, సామాజిక సేవను గుర్తించి గెలిపించవలసిందిగా కోరారు. ఉన్నత విద్యావంతురాలైన రజితను గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్ని కోవాలని సూచించారు. గురువారం నాడు జరగనున్న పోలింగ్ లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి శ్రీమతి బద్దం రజిత సుధీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బద్దం రజిత సుధీర్ గ్రామ అభివృద్ధి కి విశేష కృషి చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డి సి సి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గుండా సత్యనారాయణ, చింతకుంట్ల రవీందర్ రెడ్డి,రొట్టెల రమేష్, జాకటి మోష, మాజీ ఎంపీటీసీలు కిన్నర అంజి, పల్లె ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, చెరువుపల్లి రాము, గుండు శ్రీను, తండు సతీష్, గుండెబోయిన సైదులు, నలపరాజు శ్రీను, వంగూరి గిరి, జాకటి భాస్కర్, సోమరాజు ఎల్లంపల్లి రాజయ్య, నరేందర్, గౌస్, బాబర్, సోహెల్, ఊదరి రవి, జాకటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో
# ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను నల్లగొండ మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్‌పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమ



యానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆల సత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి



గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, ఆర్టీవో అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, తహసిల్దార్. పరశురాం, ఎంపీడీవో యాకూబ్ నాయక్ లు కలెక్టర్ వెంట ఉన్నారు.



## నన్ను గెలిపించండి మన ఊరి అభివృద్ధికి
# బాటలు వేసుకుందాం

**-సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ**

**ఆత్మకూరు (ఎం),డిసెంబర్ 09 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గెలుపు కోసం గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాకు జనం నుంచి మంచి స్పందన వస్తుంది మీరు నన్ను మెజారిటీతో పోతిరెడ్డిపల్లి లో ఎప్పుడు రాని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఇప్పటివరకు మన గ్రామంలో ఇంది రమ్మ ఇళ్ళ,సీసీ రోడ్ల మరమ్మతులు, ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం, రేషన్ కార్డు లు,ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ వంటి పథకాలు అమలు ఐయ్యాయి కావున మీరు అందరూ కత్తెర గుర్తు పై ఓటేసి నన్ను గెలిపించాలని, గెలిపిస్తే మన గ్రామానికి ఐలన్న సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేసుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లిలో త్రిముఖ పోటీ, యువత ఓట్లే కీలకం

**వలిగొండ, డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి లో ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ నుండి సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ నెలకొంది.ఎత్తుకు పై ఎత్తులు, వ్యూహ ప్రతి వ్యూహాలతో తమదైన శైలిలో ప్రచారం హెూరా హెూరీగా కొనసాగిస్తున్నారు. రోజురోజుకీ రాజకీయ సమీకరణాలు మారుతున్నడంతో గెలుపు కొరకు పోటీ పడుతున్నారు. గ్రామపంచాయతీలో ఇటీవల నూతన ఓట్లు నమోదు అయ్యాయి. కొత్తగా ఓట్లు పొందిన యువత ఓట్లే గెలుపుకు కీలకంగా మారనున్నాయి. గ్రామంలో సర్పంచ్ పీఠంపై ఎవరు కూర్చుంటారు వేచి చూడాలి.

## ఆఖరి రోజు బిజెపి నాయకుల ప్రచారం

**కోరుట్ల, డిసెంబర్ 09(వార్తా వేదిక సూర్య):** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎలక్షన్స్ 11 వ తేదీన రోజు ఉన్నందున మంగళవారం రోజు ప్రచారానికి చివరి రోజు కాగా సర్పంచ్ అభ్యర్థి సంకు నరేందర్ బ్యాట్ గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని వెంకటాపూర్ గ్రామంలోని ఇంటికి తిరిగి ప్రచారం





చేయడం జరిగింది ఇట్టి ప్రచార కార్యక్రమంలో వెంకటాపూర్ నాయకులు విట్టల రాజేందర్, బర్కం సతష్, బ్యాగ వెంకటేష్, బండ్ల సతీష్, శంకర్ రాకేష్, వినయ్, మధు, కోరుట్ల బిజెపి నాయకులు ఇందూరి సత్యం, సంకు సుధాకర్ సుధావేణి మహేష్, మడవేణి నరేష్ అంబల్ల సుదర్శన్, ఎర్ర రాజేందర్,చెట్లపెల్లి సాగర్,గిన్నెల శ్రీకాంత్,ఓంప్రకాష్, సాయి, సంతోష్ కంఠం శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో బిజెపి బీజేవైఎం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకునకు
# మద్దతుగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ

**గట్టుప్పల, డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల్ మండల కేంద్రంలో చివరి రోజు ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్‌ను గెలిపించాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో నే గ్రామంలో అభివృద్ధి జరిగిందని అన్నారు.ఫార్మాకంపెనీకి అనుమతులు ఇచ్చిన వ్యక్తి



కి ఓట్ల బుద్ధి చెప్పాలని కోరారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తనాని కోరారు.గ్రామ ప్రజలందరూ నాకు ఓటు వేసి గెలిపించగలరాని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్ ఇడం కైలాసం,కర్నాటి అశోక్ బండారు చంద్రయ్య,చిలుకూరి ఆంజయ్య, పున్న కిషోర్ కర్నాటి వెంకటేశం,నారని జగన్,శంకర్ రెడ్డి, మంగ వెంకటేష్, కుండే వెంకటేష్ చేరుపల్లి కృష్ణ, కర్నాటి సుధాకర్ బిఆర్ఎస్ నాయకులు సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# శాస్త్రీయ విద్య ద్వారానే సమ సమాజం నిర్మాణం

## పీడీఎస్‌యూ నల్లగొండ జిల్లా 23వ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్

**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) నల్లగొండ జిల్లా 23వ మహాసభ పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్ అధ్యక్షతన నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో విజయవంతంగా జరిగింది. పీడీ ఎస్ యూ జిల్లా మహాసభ సందర్భంగా నల్లగొండ పట్టణంలో దేవరకొండ రోడ్ నుండి ప్రకాశం బజారు మీదుగా శ్రామిక భవన్ వరకు విద్యార్థి ప్రదర్శన జరిగింది. బిగి పిడికిలి అరుణ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వి శ్రీకాంత్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ ను టీ.పీ.టీ.ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడగా ముఖ్య అతిథి గా పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ... అనేక అసమానతలకు కారణమైన అశాస్త్రీయ విద్యను ద్వాంసం చేసి శాస్త్రీయ విద్యను నెలకొల్పడమే పీడీఎస్ యూ లక్ష్యం అని అన్నారు. సమాజంలో కుళ్ళి కంపుకొడుతున్న దోపిడీ వ్యవస్థను బూర్జువా విద్య వ్యవస్థ పెంచిపోసించిందని అన్నారు. మానవీయ విలువలతో కూడిన వ్యవస్థ ను నిర్మించాలంటే శాస్త్రీయ విద్య ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థకు సేవ చేసే బానిసలను తయారు చేయడమే నేటి విద్యావ్యవస్థ తీరు అని అన్నారు. భారత పాలకులు 77 ఏండ్లుగా విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, విదానాలపై విద్యార్థులు బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి, పీడీ ఎస్ యూ జిల్లా ఇంచార్జి ఇందూరు సాగర్, అఖిల భారత రైతు -కూలీ




సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, పి.వో.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పీ. వై ఎల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి తదితరులు మాట్లాడుతూ.. సమాజ మార్పులో విద్య కీలకం అని, నేటి పాలకులు విద్యను అందించే బాధ్యతను విస్మరించారని అన్నారు. విద్యార్థులకు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయి విడుదల చేయకుండా విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కాలిగిస్తున్నారని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ బకాయిలు నెలల తరబడి పెండింగ్ లో ఉంచి, పౌష్టికహారం అందించలేక పోతున్నారని అన్నారు. సొంత భవనాలు నిర్మించకుండా వేల కోట్ల రూపాయలు ప్రైవేట్ కు కట్టాబేడుతున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలను సామాన్యులకు అందన్నత దూరం చేస్తున్నారని ఇద్దేవాచేశారు. రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం, ఆకలి, పేదరికం, దారిద్ర్యం పెరిగి పోయిందని మండి పడ్డారు. రోజురోజుకి రూపాయి విలువ పడిపోతుందని అన్నారు. పీడీ ఎస్ యూ సంస్థ పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నదని, విద్యార్థుల కు ప్రశ్నించే రాజకీయ, సామజిక చైతన్యం అందిస్తుందని అన్నారు. కుల మత రహిత సమాజం కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. దోపిడీ అంతరాలు లేని సమాజం కోసం జరిగే పోరాటాలలో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పీ డీ ఎస్ యూ నాయకులు కామల్ల సంజయ్, ఇందూరు లోకేష్, సిలువేరు అజిత్, అంబటి శ్రీనాద్,ఇరిగి సంతోష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, పిట్టల అనిల్, పిడియస్ యూ పట్టణ నాయకులు మహేష్ బాబు, శివ,బన్నీ,ఆర్. కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లాలో సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి


**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్రా లక్ష్మీ సమక్షంలో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. నల్గొండ ,చండూరు డివిజన్లలోని 14 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చండూరు, చిట్యాల, గట్టుప్పల్, కనగల్, కట్టంగూరు, కేతేపల్లి, మర్రిగూడ, మునుగోడు, నకిరేకల్, నల్గొండ, నాంపల్లి, నార్కెట్ పల్లి ,శాలిగౌరారం, తిప్పర్తి మండలాలలోని 2870 పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను పిఓ ఓపిఓ లు రెండవ ఓ పి ఓ మొత్తం కలుపుకొని 7892 మందిని విధులు నిర్వహించే విధంగా రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో పిఓలు 3444 , ఓపిఓలు 4448 మంది ఈ ర్యాండమైజేషన్ లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఈ-డియం దుర్గారావు, ఎన్ఐసి అధికారులు ప్రేమ్, తదితరులు హాజరయ్యారు.



# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని భారీ ర్యాలీ

**గట్టుప్పల, డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి నామనిజగన్నాథంని గెలిపించాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు.అభ్యర్థి నామని జగన్నాథం మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు.గ్రామంలో అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలా గ్రామన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు లేడి పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దండు యాదగిరి రెడ్డి, దోర్నాల ఆంజయ్య భరద్వాజ్, సామల యాదయ్య, బిమాగాని మల్లేశం ,చేరుపల్లి ఆంజనేయులు,పగిల్లా యాదయ్య తదితరులు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్

**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లాలో రెండు డివిజన్లలోని 14 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించామని, పోలింగ్ సిబ్బంది, పార్కింగ్, సిబ్బందికి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఏర్పాటు చేశామని, సూక్ష్మ పరిశీలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలను సవ్యంగా నిర్వహించేలా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మంగళవారం రాష్ట్రా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ పోలింగ్ రోజున 9, 11,1 గంటకు పంపించే పోలింగ్ శాతాన్ని సనైన సమయంలో పంపించేందుకు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఫలితాలను. ఫలితాలను ఎప్పటికప్పుడు టీ పోల్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షించారు.ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్‌లో ఉంచాలన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.






# గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,డిసెంబర్ 9 (వార్తా వేదిక సూర్య):**
గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం ఆమె కనగల్ మండల పరిషత్ కార్యాల యంలో ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. అలాగే సాయిరాం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి అక్కడ కావలసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటరు జాబితా వివరాలు సరిగా ఉన్నాయో లేదో తనిఖీచేసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్‌లు అన్ని ఓపెన్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం




నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరో సారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, చివరిగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా బస్సులను పంపించాలని చెప్పారు.

విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు.ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , ,తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎంఈఓ పద్మ కలెక్టర్ వెంట ఉన్నారు.




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

- 3 ట్రిలియన్ వృద్ధి లక్ష్యం.. మూడంచెల తంత్రం
- తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .




# కోర్... ప్యూర్... రేర్

హైదరాబాద్: "తెలంగాణ రైజింగ్ 2047" దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్.

రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్. ఇది రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే రోడ్ మ్యాప్. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో "తెలంగాణ రైజింగ్ 2047" డాక్యుమెంట్ రూపుదిద్దుకుంది.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది.

ఈ డాక్యుమెంట్ తయారీలో NITI Aayog కీలక భూమిక నిర్వహించింది. ISB (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందు పరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం.దీంతో తెలంగాణ అభివృద్ధి లో ప్రపంచ దేశాల కు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్ట్రం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు.

ఈ ఆర్థిక వృద్ధికి మూడు మూల స్తంభాలు
ఆర్థిక వృద్ధి,
సమ్మిళిత అభివృద్ధి,
సుస్థిర అభివృద్ధి.

అధునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కోర్... ప్యూర్... రేర్ అనే మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది.హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ GDPలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్య స్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం .

### లక్ష్య సాధనకు మూడు సూత్రాలు:

1. **ఆర్థిక వృద్ధి:** ఆవిష్కరణలు మరియు ఉత్పాదకత ఆధారిత వృద్ధి ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడం.
2. **సమ్మిళిత అభివృద్ధి:** యువత, మహిళలు, రైతులు మరియు అణగారిన వర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాలకు వృద్ధి ఫలాలు అందేలా చూడటం.
3. **సుస్థిర అభివృద్ధి:** అన్ని రంగాలలో సుస్థిరతను పొందుపరచడం మరియు 2047 నాటికి నెట్-జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడం.

### మూడు ఉత్ప్రేరకాలు:

1. **సాంకేతికత, ఆవిష్కరణ :** పాలన, పరిశ్రమలు మరియు సేవలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం.
2. **సమర్థవంతమైన ఆర్థిక వనరులు:** పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి వినూత్న ఆర్థిక నమూనాలను రూపొందించడం.
3. **సుపరిపాలన:** పారదర్శక, జవాబుదారీ మరియు పౌర-కేంద్రీకృత పాలనను అందించడం.

### మూడంచెల వ్యూహం: కోర్... ప్యూర్... రేర్

తెలంగాణ భౌగోళిక ప్రాంతాన్ని మూడు విభిన్న, రంగాల వారీగా.. మూడు జోన్‌లుగా విభజన. అభివృద్ధి ప్రామాణికంగా రాష్ట్రాన్ని మూడు జోన్లు గా విభజించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. ఈ విధానం సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి పునాదులు వేస్తుంది.

### CURE (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ):

160 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న హైదరాబాద్ సిటీ ప్రాంతం. సేవల విస్తరణకు ప్రాధాన్యం. నెట్-జీరో సిటీగా అభివృద్ధి చెందుతుంది. ఇది ప్రపంచ స్థాయి నాలెడ్జ్ మరియు ఆవిష్కరణల కేంద్రంగా ఉంటుంది.

### PURE (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ):

ఔటర్ రింగ్ రోడ్ మరియు 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న జోన్. తయారీ రంగానికి కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ పారిశ్రామిక క్లస్టర్లు, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు.

### RARE (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ):

ప్రాంతీయ రింగ్ రోడ్ దాటి, రాష్ట్ర సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న ప్రాంతం. వ్యవసాయం, హరిత ఆర్థిక వ్యవస్థ. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి .

### పది కీలక వ్యూహాలు

ఈ దార్శనికతను సాధించడానికి 10 కీలక వ్యూహాలను డాక్యుమెంట్ ప్రస్తావించింది.

1. 3-జోన్ల రాష్ట్రం: సమతుల్య అభివృద్ధికి కోర్... ప్యూర్... రేర్ నమూనా.
2. విచక్షణ నుండి విధానానికి: పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత. విధానపరమైన నిర్ణయాలను ప్రోత్సహించడం.
3. **గేమ్-ఛేంజర్ ప్రాజెక్టులు:** భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, డ్రై పోర్ట్, బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, రీజినల్ రింగ్ రోడ్. రింగ్ రైలు, బుల్లెట్ రైలు కారిడార్ల వంటి ప్రాజెక్టులు.
4. **సమర్థ పాలన:** డిజిటల్ గవర్నమెంట్, T-ఫైబర్, SPEED వంటి కార్యక్రమాలతో పాలనా సామర్థ్యాన్ని పెంచడం.
5. నాలెడ్జ్ హబ్: ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన సంస్థలను ఆకర్షించడం .
6. **సుస్థిర సంక్షేమం:** మహిళలు, రైతులు, యువతపై ప్రత్యేక దృష్టి. ఆరోగ్యం, విద్య, జీవనోపాధి అందరికీ సమాన అవకాశాలు.
7. **అభివృద్ధి నిధులు:** మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం.
8. **పర్యావరణం మరియు సుస్థిరత:** వాతావరణ మార్పులతో వాటిల్లే నష్టాలను తగ్గించడం. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం.
9. **సంస్కృతి:** రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, కళలు,పర్యాటకాన్ని పరిరక్షించడం.. ప్రోత్సహించడం.
10. ప్రజల యొక్క, ప్రజల కోసం, ప్రజల చేత: పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం. వారి ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాలు రూపొందించడం.

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనకు ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్పులు అనివార్యం

**- ఓ ఆర్ ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, మెట్రో వంటి భారీ ప్రాజెక్టులు PPP ల ద్వారానే సాధ్యం అయ్యాయి**

**- CURE, PURE, RARE జోన్ లకు PPP ఇంధనంగా మారుతుంది**

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్: త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనకు ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్పులు అనివార్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన గ్లోబల్ సమ్మిట్ వేదికలో నిర్వహించిన Innovative PPPS: HARNESSING PRRIVATE CAPITAL TOWARDS PUBLIC GOODS చర్చా గోష్టిలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో, Vision 2047 లక్ష్యంగా పెట్టుకున్న 3 ట్రిలియన్ అమెరికా డాలర్ ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరిస్తున్న ఈ సందర్భంలో, ఒక నిజం స్పష్టంగా నిలుస్తుంది,

మన USD 200 బిలియన్ GSDP, 37% ఇన్వెస్ట్‌మెంట్ రేటుతో సంవత్సరానికి USD 70–75 బిలియన్ తెచ్చినా, ఈరోజే USD 30 బిలియన్ పెట్టుబడి లోటు ఉంది. ని వ్యత్యాసం వేగంగా పెరుగుతోంది, ఈ లోటును పూడ్చేందుకు CURE (Core Urban), PURE (Peri-Urban), RARE (Rural Agri) జోన్‌ల అభివృద్ధికి %ఞ్రా%లు ఇంధనం పనిచేస్తాయని డిప్యూటీ సీఎం వివరించారు. మెట్రోలు, సోలార్ పార్కులు, స్కిల్ హబ్‌లు వంటి రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులకు మార్గం వేస్తూ, మానవాభివృద్ధి మరియు నెట్-జీరో లక్ష్యాలకు ప్రభుత్వ నిధులను కేటాయించే అవకాశం PPPలు ఇస్తాయి అన్నారు.

పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామం, ఆతిథ్యం తెలంగాణ ఫిలాసఫీ అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం, తక్కువ ధరకు నైపుణ్యంతో కూడిన స్కిల్ లేబర్, శాంతి భద్రతలు, ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ వంటి అనేక సానుకూల అంశాలు ఉన్నాయని వివరించారు. పెట్టుబడిదారులను రాష్ట్ర ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తోంది, రండి రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టండి కలిసి పనిచేద్దామని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

PPPల ప్రాధాన్యతను వివరిస్తూ మనందరికీ మనసుకు దగ్గరైన ఒక కథతో ప్రారంభించాలి అని డిప్యూటీ సీఎం అన్నారు.

ఇరవై ఏళ్ల క్రితం, హైదరాబాద్ ఆకాశంలో ఆతృత ఉండేది, కానీ రోడ్లపై ట్రాఫిక్‌తో నగరం ఊపిరాడని స్థితిలో ఉండేది అని వివరించారు.

అప్పుడు వచ్చిందే ఔటర్ రింగ్ రోడ్, ఒక దూరదృష్టి గల PPP అన్యుటి మోడల్ అన్నారు. ప్రైవేట్ భాగస్వాములు రికార్డు సమయంలో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ లక్షలాది మందికి ట్రాఫిక్ ఉపశమనం కలిగించడమే కాక, ఫార్మా కంపెనీలు మరియు టెక్ హబ్‌లతో నిండి ఉన్న ఆర్థిక కారిడోర్లకు దారితీసిందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

అది కేవలం రహదారులనే మార్చలేదు, తెలంగాణ గమ్యాన్ని వేగవంతం చేసిందన్నారు. ధైర్యవంతమైన కొత్త కలలను PPPలు వాస్తవిక విజయాలుగా మార్చగలవని ఔటర్ రింగ్ రోడ్డు రుజువు చేసిందన్నారు.

PPP లను తప్పనిసరీ చేసే మూడు కీలక ఆర్థిక వాస్తవాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

1. GST కారణంగా పన్ను-టు-GSDP నిష్పత్తిని వేగంగా పెంచడం సాధ్యం కాదు.
2. FRBM పరిమితుల వల్ల అప్పు GSDPలో 3%కు పరిమితం.
3. దేశీయ సేవింగ్స్ తగ్గడం దీర్ఘకాలిక ప్రాజెక్టులకు మూలధనాన్ని తగ్గిస్తోంది.

ఈ బంధనాలన్నింటినుంచి బయటపడటానికి PPPలు ఉత్తమ మార్గం అన్నారు. రవాణా, పునర్వినియోగ ఇంధనం(గ్రీన్ ఎనర్జీ), డిజిటల్ మౌలిక సదుపాయాల్లో సంస్థాగత పెట్టుబడులను ఆకర్షిస్తూ, ప్రమాదాలను తెలివిగా పంచుకుని విస్తృత స్థాయిలో పనులను పూర్తి చేస్తాయి డిప్యూటీ సీఎం వివరించారు.

మనకు గతంలో ఇది సాధ్యమని నిరూపించాము:

- పబ్లిక్ పర్యవేక్షణతో దీర్ఘకాల సదుపాయంగా నిలిచిన హైదరాబాద్ విమానాశ్రయం,
- వేగంగా పూర్తయిన ఔటర్ రింగ్ రోడ్,
- హైబ్రిడ్ DBFOT మోడల్‌లో విజయవంతమైన మెట్రో రైలు

ఈ అన్ని ప్రాజెక్టు వేగవంతమైన అనుమతులు, స్థిరమైన పాలన, న్యాయమైన పరిష్కారాలపై నిలబడ్డాయి అని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా అనేక నమూనాలు మన కళ్ళ ఎదుట ఉన్నాయి అని డిప్యూటీ సీఎం తెలిపారు. చిలీ —USD 15 బిలియన్ పెట్టుబడులను ప్రామాణిక ఒప్పందాల ద్వారా సాధించింది,

- ఆస్ట్రేలియాఅందుబాటు ధరలతో నీటి విశ్వసనీయతను పెంచింది,
- యుకెఫలితాలను ఆధారంగా చేసుకున్న ఆసుపత్రులు,
- కెనడాపెన్షన్ ఫండ్‌లను ఆకర్షించిన వాంకూవర్ రవాణా PPPలు.

Vision 2047లో ప్రైవేట్ మూలధనం ప్రధాన పాత్ర పోషించేలా రూపకల్పన చేయబడింది, మొత్తం పెట్టుబడుల్లో 10%-15% వరకు PPPలు అందించేలా లక్ష్యంతో ఉంది అన్నారు .ఇది ప్రభుత్వ భారం తగ్గించడంలో, మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, సామాజిక మౌలిక సదుపాయాల వంటి దీర్ఘకాల ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో కీలకం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

సరైన నిర్మాణంతో PPPలు పెట్టుబడులను సమీకరించడానికి, రాష్ట్రాన్ని దీర్ఘకాల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా తీసుకువెళ్లడానికి శక్తివంతమైన సాధనాలు అని పేర్కొన్నారు.




తెలంగాణలో PPP విస్తరణకు ప్రధాన రంగాల ను ఆయన ఉదహరించారు.

1. రవాణా & పట్టణ మొబిలిటీ

పట్టణాలు వేగంగా వృద్ధి చెందుతున్నాయి. మెట్రో, BRT కారిడార్లు, రోడ్డు నెట్వర్క్‌లకు భారీ డిమాండ్ పెరుగుతుంది.

PPPలు స్థిరమైన చెల్లింపు నిర్మాణాలతో నిర్మాణం మరియు నిర్వాహణను మద్దతు ఇస్తాయి అన్నారు.

### 2. పునర్వినియోగ ఇంధనం & ఎమర్జింగ్ టెక్నాలజీలు

భారత్ 500 GW లక్ష్యానికి తెలంగాణ కూడా PPPలతో సోలార్ పార్కులు, హైబ్రిడ్ జోన్‌లు ఏర్పాటు చేయవచ్చు.

లాంగ్-టర్మ PPAలు డెవలపర్ల రిస్కను తగ్గిస్తాయి.

గ్రీన్ హైడ్రోజన్, గ్రిడ్ స్టోరేజ్, పారిశ్రామిక డీ-కార్బనైజేషన్ రంగాలు కూడా అనుకూలం అన్నారు.

### 3. లాజిస్టిక్స్ & పారిశ్రామిక మౌలిక సదుపాయాలు

ఫార్మా, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు బలమైన లాజిస్టిక్స్ అవసరం.

వేర్‌హౌస్‌లు, కోల్డ్‌చెయిన్‌లు, మల్టీమోడల్ పార్కులు రాష్ట్రం భూమి, కనెక్టివిటీ ఇవ్వడం ద్వారా PPPలతో అభివృద్ధి చేయవచ్చు అని తెలిపారు.

### 4. డిజిటల్ & డేటా మౌలిక వసతులు

AI, క్లౌడ్ కంప్యూటింగ్‌కు విస్తారమైన డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం.

డేటా సెంటర్లు, ఫైబర్ నెట్వర్క్‌లను PPPలతో అభివృద్ధి చేసి తెలంగాణను డిజిటల్ హబ్‌గా రూపొందించవచ్చు అన్నారు.

సామాజిక రంగంలో భాగస్వామ్య అవసరాలను డిప్యూటీ సీఎం సమావేశంలో వివరించారు.

- ఆరోగ్యం - డయగ్నోస్టిక్స్, ఆసుపత్రులు %ఞ్రా%లతో విస్తరించవచ్చు, సేవా నాణ్యతను ఆధారంగా చెల్లింపులు.
- విద్య - డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, స్కిల్ సెంటర్లు.
- నీరు %ఐ% పారిశుద్ధ్యం - పనితీరు ఆధారిత మోడల్‌లు.? వర్క్‌ఫోర్స్ - ఉద్యోగ నియామక ఫలితాలను ఆధారంగా చెల్లింపులు జరపవచ్చు అన్నారు.

### పెట్టుబడులను ఆకర్షించే ఆధునిక %ఞ్రా% సాధనాలు

- పాక్షిక రిస్క్ గ్యారంటీలు - నియామక సంబంధిత ప్రమాదాలను తగ్గిస్తాయి.
- ఔట్‌కమ్-బేస్డ్ ఫైనాన్సింగ్ - ఫలితాలకు అనుగుణంగా చెల్లింపులు.
- బ్లెండెడ్ క్యాపిటల్ - పబ్లిక్ మరియు ప్రైవేట్ పెట్టుబడుల కలయిక.
- రెవెన్యూ-లింక్డ్ మోడల్‌లు - యూజర్ ఫీ ఉన్న రంగాల్లో వయబిలిటీ పెంపు వంటి అంశాలను వివరించారు.

USD 3 ట్రిలియన్ లక్ష్యం సాధించాలంటే, ప్రభుత్వ వనరులతో మాత్రమే సాధ్యం కాని భారీ పెట్టుబడి లోటును పూడ్చాలి,

PPPs ఆ లోటును పూడ్చే అత్యంత సమర్థవంతమైన మార్గం, మరియు పెట్టుబడులను సమీకరించడం, స్థిరత్వాన్ని కాపాడటం, దీర్ఘకాలిక ప్రాజెక్టులకు వేగం చేకూర్చడం వంటివి PPP ల ద్వారా సాకారం అవుతాయి అన్నారు.

గత విజయాలను పునాది చేసుకుని, అధిక నాణ్యత గల ప్రిపరేషన్, పారదర్శక ఒప్పందాలు, వాస్తవిక రిస్క్ పంపిణీతో PPP మోడల్‌ను రాష్ట్రం మరింత బలపరుస్తుందని తెలిపారు.

# విజన్ డాక్యుమెంట్ తెలంగాణ జీవ పత్రం

- **సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం తెలంగాణ భవిష్యత్తు ఆశయాలను నిర్దేశిస్తుంది**
- **గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ ఆశయాలకు వేదికను నిర్మించాం**
- **సమ్మిట్ లో విద్యుత్ వినియోగదారుడు గా కాదు ఉత్పత్తిదారుడుగా మారాలన్న సంకల్పాన్ని చూశా**
- **గ్లోబల్ సమ్మిట్ ముగింపు సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



హైదరాబాద్: "తెలంగాణ రైజింగ్ 2047" విజన్ రూపకల్పనలో చూపిన నిజమైన భాగస్వామ్య భావానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది కొద్ది మంది గదిలో కూర్చొని చేసిన పని కాదు, విస్తృతమైన, వైవిధ్యమైన వర్గాల జ్ఞానం, ఆశయాలు కలిసిన సమిష్టి సృష్టి, ఈ విజన్ పత్రం ఒక శాఖ పని కాదు, ఒక నిపుణుల బృందం రాసింది కాదు. నెలల తరబడి ఫీల్డ్ పర్యటనలు, ప్రజా చర్చలు, స్థానికుల అభిప్రాయాలు ఇవన్నీ కలసి రూపొందిన జీవ పత్రం ఇది అని డిప్యూటీ సీఎం వివరించారు.

రాష్ట్ర మంత్రులు లక్ష్యాన్ని స్పష్టంగా చెప్పారు, అధికారులు భూమ్మీదున్న వాస్తవాలను తీసుకొచ్చారు. చింతన నాయకులు, విద్యావేత్తలు మేధోపరమైన లోతు అంశాలను జోడించారు,

అత్యంత ముఖ్యంగా రైతులు, యువత, వ్యాపారులు, కూలీలు వేలాదిగా తమ భవిష్యత్తు గురించి ఆశలు, సూచనలు పంచుకున్నారు అని డిప్యూటీ సీఎం అన్నారు.

అలాగే ఈ పత్రాన్ని తుది రూపంలోకి తీసుకురావడంలో సహకరించిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు డా. సుమన్ బెర్రీ గారికి, సీఈఓ గారికి, నీతి ఆయోగ్ అధికారులకు, అలాగే ఈ పత్రాన్ని మెరుగుపర్చడంలో ఎంతో కృషి చేసిన ఐఎస్బీ డీన్ మదన్ pillutla గారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. మీ అందరికీ ధన్యవాదాలు. ఈ విజన్ డాక్యుమెంట్ మనందరిది అన్నారు.

మరో ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేసుకోవాలనుకుంటున్నాను, ప్రపంచ సదస్సుల్లో నాయకులతో పాటు ఒక "షెర్పా" ఉంటాడు ప్రతీకాత్మకంగా, కఠినతలను దాటడానికి మార్గం చూపే ప్రేరణ. ఈ సదస్సుకూ అటువంటి ఒక షెర్పా ఉంటే, అది తెలంగాణకు హక్కైన గుర్తింపునిచ్చిన చారిత్రాత్మక నిర్ణయం నుంచి పుట్టిన ధృఢసంకల్పం ఇది అన్నారు.

ఈ రోజు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా, ఇది రాజకీయ వేదిక కాదని తెలిసినా, ఆ నిర్ణయం వెనుక ఉన్న నిశ్శబ్దమైన ధైర్యాన్ని స్మరించుకోవడానికి మీ అనుమతిని కోరుతున్నాను అన్నారు. ఆ నిర్ణయం మన గతాన్ని మాత్రమే కాదు, మన భవిష్యత్ ఆశయాలనూ నిర్దేశిస్తూ ఉంది అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇక సమ్మిట్ విషయానికొస్తాను. "సమ్మిట్" అనే పదం గురించి ఆలోచిస్తున్నాను.నిజానికి, సమ్మిట్‌లు రెండు రకాలున్నాయి.మొదటిది పేరులో ఉన్నట్లే. అందరి ప్రసంగాలు, సూచనలు తీసుకుని మొత్తం కలిపితే అవుతుంది. ఇది గణితం. "SUM + IT". అయితే రెండో రకం మనం ఈ రోజు చూశాం. దాన్ని "sum" చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే ఈ సమ్మిట్ ప్రాంగణంలో సృష్టించబడింది మొత్తం భాగాల కంటే ఎక్కువ. ప్రతి సెషన్ కొత్త ఆలోచనలను జోడించలేదు అవకాశాలను గుణించిందీ. సమిష్టి శక్తి నిజమైనది, సహజమైనది గణితాన్ని దాటి ఉంది అన్నారు. ఈ సదస్సు ఆ రెండో రకానికి సంబంధించింది అని వివరించారు. దాన్ని "sum" చేయడం అసాధ్యం.. ఎందుకంటే ప్రభావం అనంతం అన్నారు. ఎందుకు? ఎందుకంటే తెలంగాణకు ఆశలు ఎప్పటి నుంచో ఉన్నాయి. లేకపోయింది ఒక్కటే ఆ ఆశయాల స్థాయికి సరిపోయే, సుదీర్ఘమైన, సమగ్ర, భవిష్యత్‌దృష్టి కలిగిన రూపకల్పన.

ఈసారి, మనం పత్రాన్ని మాత్రమే కాదు వేదికను కూడా నిర్మించాం అని డిప్యూటీ సీఎం అన్నారు.


క్యాపిటల్ మార్గదర్శకాలు నుంచి వ్యవసాయ విలువ శృంఖలాలు, ఫ్రంటియర్ టెక్నాలజీ నుంచి అటవీ ఆర్థిక వ్యవస్థల వరకు ప్రజలు కేవలం మాట్లాడకుండా, కట్టుబడి పనిచేయడానికి సిద్ధమయ్యారనే భావన వచ్చింది అన్నారు.

తాను అధ్యక్షత వహించిన రెండు సెషన్ల గురించి చిన్నగా చెప్పాలనుకుంటున్నాను ఉత్పాదకత, విద్యుత్ అని తెలిపారు. విద్యుత్ సెషన్‌లో వినియోగదారుడిగా కాకుండా, ఉత్పత్తిదారుడిగా మారాలనుకునే తెలంగాణను చూశాను గ్రీన్ హైడ్రజన్, డిస్ట్రిబ్యూటెడ్ రిన్యూవబుల్స్, స్మార్ట్ గ్రిడ్స్ దారిని చూపించాయి అన్నారు. ఉత్పాదకత సెషన్‌లో భారత్ తదుపరి దూకుడు కేవలం కష్టపడి కాదు, తెలివిగా సిస్టమ్‌లు నిర్మించడం ద్వారా వస్తుం దని ఏకాభిప్రాయం ఏర్పడింది, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, శక్తివంతమైన కార్మికులు, అవుట్‌పుట్ ఆధారిత ఆవిష్కరణలతో ఇవి ఏవీ ఊహాజనిత విషయాలు కావు. ఇవే తెలంగాణ అసలు బలం అన్నారు. అందుకే మళ్లీ చెబుతున్నాను, ఇది స్థిర పత్రం కాదు. ఇది అభివృద్ధి చెందుతుంది. కొత్త డేటా, కొత్త భాగస్వామ్యాలు, కొత్త జ్ఞానం ఇవన్నీ వస్తే మారుతుంది. ఫీడ్‌బ్యాక్‌ను మనం భయపడము స్వాగతిస్తాము అన్నారు. ఈ సదస్సుకు హాజరైన ప్రతి తెలంగాణ యువకుడూ భవిష్యత్తుకు మార్గం వేయగలిగిన విలువైనదేదో నిర్మించాలి, రాబోయే తరాలు మీ మార్గంలో అక్షరాలా నడవాలి అని ఆకాంక్షించారు. గౌరవ అతిథులారా మీ ఐక్యతకు, మద్దతుకు ధన్యవాదాలు. ప్రభుత్వ సహచరులారా సమన్వయం ఎలా ఉండాలో మీరు చూపిచారు. ఈ సదస్సును నిర్వహించిన మా బృందం, పాల్గొన్న ప్రతిఒక్కరికి ం మనం నిర్వహించిన ఈ సమ్మిట్‌ను మనమే "sum" చేయలేమని నిరూపించినందుకు ధన్యవాదాలు అన్నారు.

# సర్పంచ్ ఎన్నికల రోజునే ఏపీపీ పరీక్ష నిర్వహించడం సరికాదు

**- తక్షణమే వాయిదా వేయాలి**

**- మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్**



హైదరాబాద్: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న రోజునే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షను నిర్వహించడం సరికాదని వెంటనే ఆ పరీక్షను వాయిదా వేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈరోజు హైకోర్టు సీనియర్ న్యాయవాది శివ శేఖర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం మాజీ మంత్రి హరీష్ రావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. డిసెంబర్ 14న జరగాల్సిన ఏపీపీ పరీక్షను వాయిదా వేయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీకి సంబంధించి డిసెంబర్ 14 న రాత పరీక్ష నిర్వహించాలని నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే, అదే రోజు రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ పరీక్షకు దాదాపు 4,000 మంది న్యాయవాదులు హాజరవు తున్నారు. పరీక్షా కేంద్రాలు హైదరాబాదులో ఉన్నాయి, కానీ అభ్యర్థుల ఓట్లు వారి సొంత గ్రామాల్లో ఉన్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోజంతా పరీక్ష ఉండటంతో, అభ్యర్థులు తమ గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించు కోవడం అసాధ్యం.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉండాలి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## అఖండ 2 విడుదలకు
# హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది. 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.



# మార్చిలో సినిమా పండగే..

2025 క్లైమాక్స్‌లో ఉన్నాం. ఈ యేడాది జయాపజయాల జాబితా సిద్ధం అవుతోంది. ఈలోగా 2026 ప్రణాళికలు కూడా పటిష్టంగా తయారవుతున్నాయి. 2026 సంక్రాంతికి ఎలాంటి సినిమాలు వస్తున్నాయి అనేదానిపై ఓ స్పష్టత వచ్చేసింది. సంక్రాంతి తరవాత వేసవి సీజన్ చాలా కీలకం. ముఖ్యంగా మార్చి నుంచే హవా మొదలైపోతుంది. ఐపీఎల్ సీజన్ రసవత్తరంగా మారకముందే సినిమాల్ని విడుదల చేయడం మంచిదన్నది



నిర్మాతల ఉద్దేశ్యం. అందుకే మార్చి పై గట్టిగా గురి పెడుతున్నారు. 2026 మార్చిలో భారీ సినిమాలు రాబోతున్నాయి. ఈనెలని టార్గెట్ చేస్తూ టాలీవుడ్ లో చాలా సినిమాలు రెడీ అవుతున్నాయి. రామ్ చరణ్ 'పెద్ది' మార్చి ఆఖరి వారంలో తీసుకొద్దామనుకొంటున్నారు. మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్నది ప్లాన్. సరిగ్గా అదే సమయానికి నాని 'పారడైజ్'ని తీసుకొద్దానుకొంటున్నాడు. ఈ రెండు సినిమాలూ ఒక రోజు వ్యవధిలో రావాల్సివుంది. అయితే.. 'పెద్ది' రిలీజ్ ఖాయమైపోతే.. పారడైజ్ ఓ వారం వెనక్కి లేదా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ -ఉస్తాద్ భగత్ సింగ్- చిత్రాన్నీ మార్చిలోనే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. చిత్రీకరణ కూడా దాదాపుగా పూర్తయ్యింది. కాబట్టి..




విడుదలకు ఎలాంటి ఢోకా లేనట్టే. ఈరోజు నుంచే ప్రమోషన్స్ కూడా మెల్లగా మొదలెడతారు. ఫస్ట్ సింగిల్ పలకరించడానికి సిద్ధంగానే వుంది. మరోవైపు కన్నడ నుంచి 'టాక్సిక్' కూడా మార్చిలోనే విడుదల చేయాలని ఫిక్సయ్యారు. యష్ నటించిన సినిమా ఇది. తన నుంచి వచ్చిన 'కేజీఎఫ్', 'కేజీఎఫ్ 2' తెలుగులో ఎంతటి ప్రభావాన్ని చూపించాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాతలు తాజాగా ప్రకటించారు. మొత్తానికి మార్చిలో ప్రతీ వారం ఓ భారీ సినిమా పలకరించడం ఖాయం. ఏప్రిల్, మేలలో కూడా ఇదే జోరు కొనసాగించే అవకాశం ఉంది. రెండు మూడేళ్లుగా సమ్మర్ సీజన్‌ని టాలీవుడ్ సరిగా వాడుకోలేదు. ఈసారి మాత్రం ఆ తప్పు చేయకపోవొచ్చు.




# ఉస్తాద్' పాటలపై ఫ్యాన్స్ ఆసక్తి

పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్ ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది.

ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా -ఉస్తాద్- ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో -ఉస్తాద్-ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

## పవన్ కల్యాణ్ ఎవరికి తలవంచడు..

**- సహజ నటి జయసుధ**

మెగా ఫ్యామిలీతో సహజ నటి జయసుధకు బలమైన అనుబంధం ఉంది. మెగాస్టార్ చిరంజీవి, నాగబాబుతోనే కాకుండా పవన్ కల్యాణ్‌తో కలిసి ఆమె పలు చిత్రాల్లో నటించారు. వారి మాదిరిగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో కొనసాగి రాజకీయ జీవితాన్ని ముందుకు కొనసాగించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. తాజాగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.సినిమా పరిశ్రమలో బలమైన పాత్రలు వేస్తూ నటిగా కొనసాగుతున్నారు. వివాదాలకు పూర్తిగా దూరంగా ఉండే ఆమె.. తాజాగా ఏపీలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె పవన్ కల్యాణ్ వ్యక్తిత్వం గురించి, ఆయన ప్రొఫెషనల్ విజన్ గురించి మంచి మాటలు చెప్పారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది. జయసుధ చెప్పిన మాటల విషయానికి వస్తే..పవన్ కల్యాణ్ వండర్‌ఫుల్ మ్యాన్. ఆయన యాటిట్యూడ్ విషయంలో యాక్టింగ్ ఉండదు. ఇప్పుడు డిప్యూటీ సీఎం అయినా.. అప్పుడు ఎలా ఉన్నాడో ఇప్పుడు అలానే ఉన్నాడు. ఆయనలో ఎలాంటి మార్పు లేదు. సినిమా రంగంలో ఎవరికీ తలవంచలేదు. రాజకీయ రంగంలో కూడా ఎవరికి తలవంచడం లేదు. తనకు ఓ స్టయిల్ ఉంది. తనకు కొన్ని సిద్దాంతాలు ఉన్నాయి. తనకు పట్టుదల ఉంది కాబట్టే రాజకీయాల్లో అందర్నీ ఎదురించి నిలబడగలిగాడు. పవన్ కల్యాణ్



కాకుండా వేరే వాళ్లు ఉంటే.. ఇప్పటికే వెళ్లిపోయి ఉండే వారు అని సహజ నటి జయసుధ అన్నారు. పవన్ కల్యాణ్ గురించి నాకు బాగా తెలుసు. ఆయన ఏదైనా అనుకొంటే మధ్యలో వదిలేసే రకం కాదు. ఆయన పడిన కష్టం. ప్రజా జీవితం పట్ల ఆయనకు ఉండే సిన్సియారిటీనే ఆయనను ఇంతవరకు తీసుకొచ్చాయి. ఆయన కమిట్‌మెంట్ చూసి ఆయనను అప్రిషియేట్ చేయాలి. ఎందుకంటే.. రాజకీయ రంగంలో కుళ్లును చూసి మనకెందుకులే అని వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ అలా చేయలేదు అని జయసుధ అన్నారు. సినిమా రంగంలో ఆయన నటిస్తానని అంటే.. ఎంతైనా, ఏదైనా ఇవ్వడానికి నిర్మాతలు, దర్శకులు రెడీగా ఉన్నారు. కానీ వాటన్నింటిని వదులుకొని ప్రజా జీవితానికే మొగ్గు చూపారు. అందుకు ఆయనను అభినందించాలి. ఇవన్నీ నా వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే అని జయసుధ అన్నారు. పవన్ కల్యాణ్ మంచితనాన్ని జయసుధ ఆకాశానికి ఎత్తేసిన వీడియోను అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేసి ట్రెండ్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ విషయానికి వస్తే.. అటు రాజకీయ రంగంలోను, సినిమా రంగంలోను తనదైన ప్రభావాన్ని చూపుతున్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడమే కాకుండా గతంలో తాను అంగీకరించిన సినిమాలను పూర్తి చేస్తున్నారు. ఇటీవల ఆయన నటించిన హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాలు అభిమానులకు మంచి కిక్ ఇచ్చాయి. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ అనే చిత్రంలో నటించారు. త్వరలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నది.



# నారి నారి నడుమ మురారి సంక్రాంతి రిలీజ్‌కి రెడీ

శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్‌కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం – సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

## 'మోగ్లీ' సినిమా దర్శకుడికి
# అండగా సాయి ధరంతేజ్

బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా..



'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్. కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది' అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**